## క్లుప్తంగా

### ప్రధాని ఫ్లెక్సీకి పాలాభిషేకం

**నల్లగొండ టౌన్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బుధవారం పార్టీ కార్యాలయంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పోతెపాక సాంబయ్య, మిర్యాల వెంకటేశం, పోతెపాక లింగస్వామి, పెరిక మునికుమార్ పాల్గొన్నారు.

### 26న 'చలో అసెంబ్లీ'

**నల్లగొండ టౌన్ :** భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 26న తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి కార్మికుల పొట్టగొట్టే చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

### గుండ్రాంపల్లి హెచ్‌ఎంగా నర్సింహ

**చిట్యాల:** మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీ హెచ్‌ఎస్ ఎఫ్‌ఏసీ హెచ్‌ఎంగా చిట్యాల మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ కె.నర్సింహ బుధవారం విధుల్లో చేరారు. కాగా ఆ పాఠశాల హెచ్‌ఎం అంజిరెడ్డి గత నెలలో రిటైర్డ్ అయ్యాడు. దీంతో ఆ పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కోసం వివాదం నెలకొంది. సమస్యను పరిష్కరించేందుకు ఎఫ్‌ఏసీ హెచ్‌ఎంగా ఎంఈఓ నర్సింహ విధుల్లో చేరారు.

### ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్

**చిట్యాల:** పట్టణానికి చెందిన మాస శ్రీనివాస్ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ బుధవారం నియామక పత్రం అందజేశారు.

### జెండా ఆవిష్కరణ

**నల్లగొండ రూరల్:** భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ వార్షికోత్సవాన్ని బుధవారం క్లాక్‌టవర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాంప్రసాద్, అశోక్‌రెడ్డి, గాదెపాక సందీప్, యాదగిరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### కుట్టు మిషన్లు అందజేత



కుట్టు మిషన్ అందిస్తున్న ఫాదర్ అలెగ్జాండర్

**మునుగోడు:** మండలంలోని కచలాపురం గ్రామంలోని 30 మంది మహిళలకు ఫాదర్ అలెగ్జాండర్ మూడు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడంతోపాటు 50 శాతం రాయితీతో కుట్టు మిషన్లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్జ రామచంద్రం, శిక్షకులు ప్రాంచీస్, ఎల్జిబెత్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్‌కు నివాళి

**చిట్యాల:** మండలంలోని సుంకెనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల జంగమ్మ(76) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని బుధవారం సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సందర్శించి నివాళులర్పించారు. జంగమ్మ కుమారుడు గతంలోనే మృతి చెందాడు. దీంతో జంగమ్మ కూతురు అండాలు తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బొంతల చంద్రారెడ్డి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీను పాల్గొన్నారు.

### 'కార్పొరేట్‌లకు అనుకూల బడ్జెట్'

**నల్లగొండ టౌన్ :** కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన సీఐటీయూ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్య ప్రజల సంక్షేమానికి అభ్యున్నతికి ఎలాంటి చర్యలు చూపలేదన్నారు. కార్మిక వర్గ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, గౌతంరెడ్డి, సైదులు, పోలె సత్యనారాయణ, సైదాచారి, సులోచన, ఎల్లయ్య పాల్గొన్నారు.

### దళిత డిక్లరేషన్ అమలు చేయాలి

**నల్లగొండ టౌన్ :** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో చేసిన దళిత డిక్లరేషన్ అంశాలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్‌మాదిగ, జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లుమాదిగ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా జరిగిన జిల్లా సమావేశంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12లక్షలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పుట్టల సందీప్, నారపాక అంజి, ఆనంద్ పాల్గొన్నారు.

# బీభత్సం సృష్టిస్తున్న వానరాలు

- వృద్ధులు, మహిళలు, చిన్నారులపై దాడులు
- ఇళ్లలోకి ప్రవేశించి తినుబండారాలు ఎత్తుకెళ్తున్న కోతులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న నకిరేకల్ పట్టణ ప్రజలు



నకిరేకల్‌లోని డాక్టర్స్ కాలనీలో ఇళ్లపై కోతులు



రోడ్డుపై పరుగులు తీస్తున్న కోతుల గుంపు

**నకిరేకల్:** వానర సైన్యం స్వైర విహారం చేస్తుండడంతో నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నకిరేకల్ పట్టణంలో పక్షం రోజులుగా కోతులు బెడద మరింత తీవ్రమైంది. నకిరేకల్ మున్సిపాలిటీలో 40 వేలకు పైగా జనాభా ఉన్నారు. రోజురోజుకూ విస్తరిస్తున్న నకిరేకల్ పట్టణంలో కోతులు ప్రజలకు దడ పుట్టిస్తున్నాయి. కోతులు గుంపులు సంచరిస్తూ రాత్రనక, పగలనక భయానక వాతావరణాన్ని సృష్టి స్తున్నాయి.

**కురవని ఇల్లు లేదు**

పట్టణంలోని పలు కాలనీల్లో కోతులు ఇళ్ల కప్పులపై ఎగురుతూ రేకులను పగులగొడుతున్నాయి. ఇళ్లలోకి ప్రవేశించి చిన్న పిల్లల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వంట పాత్రలను, తినే పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. పిల్లల్ని, మహిళల్ని గాయపరుస్తున్నాయి. కోతులకు భయపడి ఇళ్ల వద్ద గృహిణులు ఒంటరిగా ఉండాలంటే భయపడుతున్నారు. ఇంటి తలుపులు తీసి ఉంచితే ఇక అంతే సంగతులు.. ఇంట్లో ఉన్న సరుకులు మాయం కాక తప్పడం లేదు. కోతులు పెంకులను పగలగొట్టడం, ఊడదీయడం వల్ల కురవని పెంకుటిల్లు ఒక్కటి కూడా లేకుండా పోయింది. ఆర్థిక స్థోమత కలవారు పెంకులను తీసి రేకుల కప్పు వేసుకుంటున్నారు.

**సుమారు 100 పైనే కోతులు**

నకిరేకల్ పట్టణంలోని 1, 11వ వార్డుల్లోని డాక్టర్స్ కాలనీ, సుందరయ్యనగర్‌తోపాటు పలు కాలనీల్లో సుమారు 100 పైనే కోతులు గుంపులుగా స్వైర విహారం చేస్తూ ప్రజలను భయపెడుతున్నాయి. ఇంట్లో, పెరట్లో పెంచుకునే పండ్ల, పూల మొక్కలను, కుండీలను నాశనం చేస్తున్నాయి. ఇంటిపై ఉన్న కేబుల్ వైర్లు కూడా తెంపేస్తున్నాయి. తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు విక్రయించే చిరు వ్యాపారుల పరిస్థితి కూడా దారుణంగా ఉంది. కోతుల నివారణకు మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నకిరేకల్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**నివారణ చర్యలు తీసుకోవాలి**



కోతుల ఆగడాలతో ఇంటి తలుపులు తీయలేకపోతున్నాం. కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇంటి తలుపులు తెరిస్తే చాలు ఇంట్లోకి ప్రవేశం కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులను తీసుకెళ్తున్నాయి. ఇంటి ఆవరణలోని పూల కుండీలను పగుల గొడుతున్నాయి. ఒంటరిగా ఉన్న పిల్లల చేతుల్లోంచి తినుబండరాలను లాక్కెళ్తుతున్నాయి.

–మిర్యాల గణేశ్, డాక్టర్స్ కాలనీ

# రాచకాల్వ నీటి వృథా నియంత్రిస్తాం



రాచకాల్వ తూములను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈఈ సత్యనారాయణ

**శాలిగౌరారం:** రాచకాల్వ నీటి వృథాను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇరిగేషన్ డీఈఈ సత్యనారాయణ తెలిపారు. రామన్నపేట మండలం తుర్కపల్లి వద్ద రాచకాల్వ ఎస్కేప్ షట్టర్లను నుంచి నీటి వృథా జరుగుతుండడంతో శాలిగౌరారం ప్రాజెక్టులోకి వరదనీరు రావడం లేదు. ఈనేపథ్యంలో రైతులు పరిస్థితిని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం ప్రాజెక్టు ఆయకట్టు రైతులతో కలిసి రామన్నపేట మండలం తుర్కపల్లి వద్ద రాచకాల్వపై ధ్వంసమైన ఎస్కేప్ షట్టర్లను డీఈఈ పరిశీలించారు. ప్రాజెక్టు అభివృద్ధి పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఎస్కేప్ తూముల షట్టర్లు బిగించే పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు. అనివార్య కారణాల వల్ల తాను షట్టర్ల నిర్మాణం చేపట్టలేకపోతున్నాని, ఎవరైనా ముందుకు వస్తే పూర్తి బాధ్యత తీసుకొని అందుకు అయ్యే పూర్తి ఖర్చులు తానే భరిస్తానని సంబంధిత కాంట్రాక్టర్ డీఈఈకి తెలిపారు. అనంతరం డీఈఈ రైతులతో మాట్లాడుతూ వీలైనంత తక్కువ సమయంలో షట్టర్ల నిర్మాణం చేపట్టి రాచకాల్వ నుంచి నీటి వృథాను అరికట్టి ప్రాజెక్టును పూర్తిస్థాయి నీటి మట్టానికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఏఈ రాములు, రైతులు చామల వెంకటరమణారెడ్డి, గూని వెంకటయ్య, పడాల రమేశ్, పెంబెల్ల శ్రీను, లోడంగి మహేశ్ తదితరులు ఉన్నారు.

### ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

**నల్లగొండ టౌన్ :** జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్, ఎంఎస్పీ నాయకులు ఆడపు నాగార్జున, మేడి శంకర్, కొమిరె స్వామి, జీడిమెట్ల రవీందర్, పెరిక శ్రీనివాసులు, జలంధర్, కురపాటి కమలమ్మ, మోహన్, ఏడుకొండలు, నాగరాజు, మాసారం వెంకన్న, రణవీర్, శివశంకర్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో నాణ్యమైన విద్య



మొక్క నాటుతున్న సూపర్‌వైజర్ యశోద

**మర్రిగూడ :** అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడేళ్ల లోపు చిన్నారులకు ప్రీస్కూల్‌లో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద తెలిపారు. బుధవారం మండలంలోని కొండూరు గ్రామంలో అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ బుక్స్, మెటీరియల్స్ అందిస్తున్నందున చిన్నారులను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. అదే విధంగా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ శోభ, సమభావన సంఘాల సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల వినూత్న నిరసన



రోడ్డుపై వర్షపు నీటిలో వరి నాట్లు వేస్తూ నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

**చండూరు :** మున్సిపాలిటీ కేంద్రంలో ఆగిన రోడ్డు పనులను త్వరితగతిన పునః ప్రారంభించి పూర్తి చేయాలని బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం కస్తాల చౌరస్తాలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిలో వరి నాట్లు వేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యంగౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కేవలం సమీక్షల పేరుతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ, రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, బూతరాజు శ్రీహరి, అన్నపర్తి యాదగిరి, రావిరాల శ్రీనివాసులు, అశోక్, దామోదర్, ఇరిగి ఆంజనేయులు, సోమ శంకర్, శ్రీధర్, శేఖర్, తిరందాసు శ్రీను, పేర్ల గణేశ్, దోటి శివ, బూతరాజు స్వామి, కటికం నరేష్, గండు శ్రీకాంత్, బూతరాజు వేణు, చిట్టిప్రోలు వెంకటేశం, గండూరి మల్లేష్, రామకృష్ణ, ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి చిత్తడిమయంగా గ్రామాలు



మునుగోడు : జర్నలిస్టుల కాలనీలో నిల్వ ఉన్న వర్షపు నీరు



మునుగోడు : చండూరు రోడ్డులోని దళిత కాలనీలో నిల్వ ఉన్న మురుగు

**మునుగోడు:** నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో సరైన మురికి కాల్వలు లేక మురుగుతోపాటు వర్షం నీరు జనావాసాల మధ్య నిల్వ ఉంటోంది. గ్రామంలో మొత్తం 2500 ఇళ్లు ఉండగా.. 8 కాలనీల్లో దాదాపు 8186 మంది నివాసం ఉంటున్నారు. అయితే ప్రజలు వినియోగించే నీటితోపాటు వర్షాలు కురిసినప్పుడు వర్షం నీరు పారేందుకు అవసరమైన మురికి కాల్వలు లేకపోవడంతో ఆ నీరంతా నివాస గృహాల మధ్య నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. నిల్వ ఉన్న నీటిలో దోమలు, ఈగలు వృద్ధిచెంది అనేకమంది డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులకు గురవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని మురికికూపంలా మారిన మునుగోడును అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**చండూరు( గట్టుప్పల్) :** వర్షాలకు గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామం బురదమయంగా మారింది. రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులకు వీధుల్లో నీరు నిలిచి గ్రామంలోని వీధులన్నీ చిత్తడిగా మారాయి. రోడ్ల వెంట వెళ్తే స్థానికులు కింద జారి పడుతామని భయపడుతున్నారు. గ్రా మ ప్రత్యేక అధికారి స్పందించి మట్టిని పోయించే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామ పరిధి శివన్నగూడెంలో బురదమయంగా రోడ్డు

### ఇటుక బట్టీల యజమానులపై చర్యలు తీసుకోవాలి

**కట్టంగూర్ :** నిబంధనలకు విరుద్ధంగా కట్టంగూర్‌లో నిర్వహిస్తున్న ఇటుక బట్టీల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కలెక్టర్‌కు బీఎస్పీ, ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుక బట్టీల వద్ద కూలీలకు సరిపడా మౌలిక సదుపాయాలు కల్పించకుండా యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వసతులు కల్పించకపోవడంతో కట్టంగూర్‌లోని ఇటుక బట్టీ వద్ద ఒడిశా కూలీ పాము కాటుతో మృతిచెందాడని అన్నారు. వలస కూలీ మృతికి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించి రూ.15 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇటుక బట్టీ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కట్టంగూర్ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు కత్తుల కాన్షీరామ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముసుకు రవీందర్, లింగస్వామి పాల్గొన్నారు.

### నరేశ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థికసాయం



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**శాలిగౌరారం:** అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన సాంస్కృతిక సారథి కళాకారుడు వేముల నరేశ్ కుటుంబానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బాసటగా నిలిచారు. ఆదివారం సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డితో కలిసి నరేశ్ కుటుంబాన్ని పరామర్శించి నరేశ్‌కు ఉన్న ఇద్దరు కుమారులు, కుమార్తెల పేరున ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయనున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ×గిఫ్ట్ ఏ స్మైల్× కార్యక్రమంలో భాగంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను బుధవారం ఆపార్టీ మండల నాయకులు బాధిత కుటుంబీకుల సమక్షంలో అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, కట్ట వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, వేముల అశోక్, రావుల రామచంద్రు, దాసరి వెంకన్న, మామిడి రమేశ్, చిరబోయిన శ్రీనివాసులు, మాగి రవి పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ప్రత్యేక వైద్యశిబిరం



మురుగు కాల్వలో మందు పిచికారీ చేయిస్తున్న అధికారులు

**నకిరేకల్ :** మండలంలోని మంగళపల్లి గ్రామంలో విషజ్వరాల కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. బుధవారం మరో 26 కేసులు నమోదయ్యాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరంలో జ్వర బాధితులకు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేస్తున్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ యోగస్వీ 71 మందికి వైద్య పరీక్షలు చేశారు. 26 మందికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. 44 మందికి రక్త పరీక్షలు చేశారు. ముగ్గురికి చర్మంపై దద్దుర్లు కనిపించడంతో నకిరేకల్ ఏరియా ఆస్పత్రికి పంపించారు. ఇక వైద్య సిబ్బంది గ్రామంలో రెండో రోజు 154 ఇళ్లను సందర్శించారు. వీటిలో 91 ఇళ్లలో నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో లార్వా ఉన్నట్లు గుర్తించి ఆ నీటిని పారబోశారు. మండల పంచాయతీ అధికారి పర్వేద్, హెల్త్ సూపర్‌వైజర్ రాపోలు రవి తమ వైద్య సిబ్బందితో గ్రామంలో పర్యటించారు. పంచాయతీ సిబ్బందితో మురుగు కాల్వల్లో బైటాక్స్ మందు పిచికారీ చేయించారు. చికున్ గున్యా, డెంగ్యూ వ్యాధులు ఉన్నాయనే అనుమానంతో మంగళవారం హైదరాబాద్‌కు పంపిన 8 మంది రక్త నమూనాలు నెగిటివ్‌గా వచ్చాయి. కాగా బుధవారం తీసుకున్న రక్త నమూనాలో గ్రామానికి చెందిన కే.జానయ్య అనే వ్యక్తికి చికున్ గున్యా వచ్చిందని తెలిసింది.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



మర్రిగూడ : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

**కట్టంగూర్ :** ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని కురుమర్తి ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం కవిత అన్నారు. మండలంలోని కురుమర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఇటీవల పదోన్నతులు, బదిలీలపై వెళ్లారు. బుధవారం ఉపాధ్యాయులకు ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. పదోన్నతులు పొంది, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కర్నాటి రమేష్, ఐ శ్రీనివాస్, ఎస్‌కే సలీం, కొప్పు కల్పనలను ఆ పాఠశాల నూతన సిబ్బంది పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

**మర్రిగూడ :** బదిలీపై వెళ్తున్న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను.. ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య, నీరుడు అంజయ్య, ఉపాధ్యాయులు మాస బాలరాజు, కృష్ణారెడ్డి, మాస బలరాజు, కృష్ణారెడ్డి, సుమనదేవి, హైమావతి పాల్గొన్నారు.

**కుదాబాక్షపల్లి గ్రామంలో..**

మర్రిగూడ మండలంలోని ఖుదాబాక్షపల్లి జెడ్పీ హైస్కూల్‌లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శారద, ఆరోగ్యమ్మ, ఫర్జానా, నరసింహ, రమేష్‌లను మహమ్మద్ వహీద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కట్టంగూర్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం కవిత

### కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



నల్లగొండ టూటౌన్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలుచోట్ల ఆస్పత్రుల్లో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల, మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

### వసతి గృహాల పరిశీలన

**నల్లగొండ టౌన్ :** సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు వెంటనే నోట్ పుస్తకాలు, దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లను పంపిణీ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పలు ఎస్సీ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహ, బొల్లు రవీందర్, బొట్టు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

**కేతేపల్లి:** కేజీబీవీల్లో పనిచేసే ఉపాధ్యాయులకు పేస్కేల్ వర్తింపజేయాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చెర్కుపల్లి కేజీబీవీలో నిర్వహించిన పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సీహెచ్.వేణుగోపాలరావు, ఎం.నర్సయ్య, వి.రాధాకృష్ణమాచార్యులు, సంగం వెంకటమోహన్, ఎ.ఆంజనేయులు, టి.శ్రీనివాస్, జెల్ల రమేష్ పాల్గొన్నారు.

### గోరింటాకు పండుగ



నల్లగొండలోని హ్యాపీ హోమ్స్‌లో బుధవారం మహిళలు ఆషాఢ మాసం గోరింటాకు పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పద్మానాయక్, సుజాత, వసుంధర, నాగమణి, సరిత, కరుణ, పద్మ, వరలక్ష్మి, శ్రీలత, శశికళ, జ్యోతి, సరిత, సీత, మంగ, ఇందిర, రమ తదితరులు పాల్గొన్నారు.

–నల్లగొండ టౌన్

### రక్తదానం.. ప్రాణదానంతో సమానం

**సంస్థాన్ నారాయణపురం:** రక్తదానం ప్రాణదానంతో సమానమని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఎంఎస్ఆర్‌ల ఆధ్వర్యంలో అమరవీరులు మర్రి నర్సిరెడ్డి, సుక్క అబ్బయ్య, నడికుడి శంకరయ్య, బచ్చయ్యల 25వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పుట్టపాక గ్రామంలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు బి.వెంకట్, జిల్లా కార్యదర్శి జహంగీర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, ఎంఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంతనర్సిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్‌రెడ్డి, మర్రి మనోహర్ రెడ్డి, దొంతగాని అమరేందర్, కొత్త శ్రీకాంత్, నడికుడు నరసింహ, పొంగుల శంకరయ్య, వంగూరి సాయి కిరణ్, కర్నాటి నరేష్, ఐతరాజు లింగస్వామి, గాజుల మహేష్, గాజుల సురేష్ పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ